మన సమగ్ర
ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
మంగళవారం , ఆగస్టు 25, 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే... 5 PM

# 'భూభారతి'కి బ్రేక్..




**(మహబుబాబాద్):** మహబుబాబాద్ జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల్లో 'భూభారతి' పోర్టల్ ద్వారా కొనసాగే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు 2 వారాలకు పైగా నిలిచిపోయాయి. ఆయా కార్యాలయాల్లో ఆపరేటర్లు లేకపోవడంతో ఈ రిజిస్ట్రేషన్లు బంద్ కాగా ప్రభుత్వానికి ఫీజురూపంలో రావాల్సిన ఆదాయం నిలిచిపోయింది. జిల్లాలో 18 తహసీల్దార్ కార్యాలయాల్లో ఈ పోర్టల్ ద్వారా వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు, బహుమతి, వారసత్వ బదిలీ లు, తనఖా రిజిస్ట్రేషన్లు, వ్యవసాయేతర భూములుగా మార్చడం వంటి సేవలు కొనసాగేవి. రోజుకు ఒక్కో కార్యాలయంలో సగటున 4 నుంచి 5 వరకు సుమారు 70 వరకు వివిధ రకాల రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి.ఇందుకోసం ప్రతీ తహసీల్దార్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భూభారతి (గతంలో ధరణి) ఆపరేటర్‌ను ప్రభుత్వం నియమించింది. అయితే తాత్కాలిక పద్ధతిన పని చేస్తున్న ఈ ప్రైవే ట్ ఆపరేటర్లతో పలుచోట్ల అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపణలతో వారిని పూర్తిగా తొలగించారు. అదే స్థానంలో ప్రభుత్వ ఉద్యోగులైన జూనియర్ అసిస్టెంట్లకు భూభారతిలో రిజిస్ట్రేషన్ల పనిని అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయించారు. ఈ మేరకు ఏడేళ్లుగా కొనసాగుతున్న ఈ ఆపరేటర్లను ఉన్నఫలంగా రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది.

### సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ

# అసెంబ్లీ సమావేశాలు

## ఎన్నికల వయసు తగ్గింపుపై కీలక తీర్మానం!


**హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని శాసనసభ్యులకు వెల్లడించారు. అయితే, ఈ సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయి, సభా అజెండా ఏమిటన్న అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించే అవకాశం ఉంది. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కోరుతూ సభలో తీర్మానం చేయనున్నారు. అనంతరం దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపి, పార్లమెంటులో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టాలని కోరనున్నారు. చట్టసభల్లో యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ మార్పును ప్రతిపాదిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే పేర్కొన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి పనులపై కూడా ముఖ్యమంత్రి ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. పెండింగులో




ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆయన ఎమ్మెల్యేలను ఆదేశించారు. భూసేకరణలో జాప్యం జరిగితే ప్రాజెక్టుల నిర్మాణం నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూసేకరణ, పునరావాసం, అటవీ శాఖ అనుమతులకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్యే తమ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారి ంచా లని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ చలాన్లకు కొత్త విధానం

- ట్రాఫిక్ చలాన్లను ఫాస్టాగ్ నుంచి నేరుగా కట్ చేసే ప్రతిపాదన
- ఈ ఆలోచనపై హెచ్‌ఎండీఏతో చర్చిస్తున్నట్టు తెలిపిన పోలీసులు
- టెక్నాలజీతో ట్రాఫిక్ నిబంధనల అమలును పటిష్ఠం చేసేందుకు యోచన
- మెరుగైన ప్రజా రవాణా, పార్కింగ్ సౌకర్యాలు అవసరమని వెల్లడి




**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారి నుంచి జరిమానాలను నేరుగా వారి ఫాస్టాగ్ ఖాతాల ద్వారా మినహాయించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సున్‌ప్రీత్ సింగ్ వెల్లడించారు. ఈ వినూత్న విధానం అమలు చేసే విషయమై హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) అధికారులతో చర్చిస్తున్నామని, దీనిపై వారి నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉందని ఆయన తెలిపారు. ఇటీవల సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) 20వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సున్‌ప్రీత్ సింగ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రజలు, భాగస్వామ్యం, సాంకేతికత ద్వారా సురక్షితమైన రహదారుల నిర్మాణం" అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన ప్యానలిస్ట్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత పటిష్ఠం చేయడమే ఈ ప్రతిపాదన ప్రధాన ఉద్దేశమని వివరించారు. కేవలం జరిమానాలు విధించడం వల్ల మాత్రమే వాహనదారుల ప్రవర్తనలో శాశ్వత మార్పు రాకపోవచ్చని, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడానికి టెక్నాలజీ ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. గడిచిన రెండు దశాబ్దాలలో హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందడం వల్ల ట్రాఫిక్ రద్దీతో పాటు ప్రాణాంతక ప్రమాదాలు కూడా పెరిగాయని సున్‌ప్రీత్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు.

### తెలంగాణలో విస్తారంగా వర్షాలు..

# నిండుతున్న ప్రాజెక్టులు



**హైదరాబాద్:** అల్పపీడన ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండగా, పలు ప్రాజెక్టులకు జలకళ వచ్చింది. ఎండిపోతున్న పంటలకు జీవం పోసిన ఈ వర్షాలు రైతుల్లో ఆనందాన్ని నింపుతున్నాయి. మరోవైపు, భారీ వర్షాల కారణంగా సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. గడిచిన 24 గంటల్లో మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో అత్యధికంగా 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి, నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాల్లోనూ పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ వర్ష ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ వర్షాలతో గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులు నిండుతున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి మట్టానికి (1,405 అడుగులు) చేరువ కాగా, ప్రస్తుతం నీటిమట్టం 1,401 అడుగులకు చేరింది. శ్రీరామ్ సాగర్ జలాశయంలో నీటిమట్టం 44 టీఎంసీలు దాటింది. కొత్తగూడెం జిల్లాలోని తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద వస్తుండటంతో 17 గేట్లు ఎత్తి 74,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్‌కు వరద పోటెత్తడంతో 85 గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు.

### పెరుగుతున్న పంచదార ధరలు..

# రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం

## నిల్వలపై ఆంక్షలు కఠినతరం చేసిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ :** పండుగ సీజన్ సమీపిస్తున్న తరుణంలో దేశీయ మార్కెట్‌లో పెరుగుతున్న పంచదార ధరలను అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముడి పంచదార దిగుమతి నిబంధనలను సడలిస్తూ దిగుమతిదారులకు ఊరటనిచ్చే వెసులుబాటు కల్పించింది. దీని ప్రకారం, దిగుమతి చేసుకున్న ముడి పంచదారను శుద్ధి చేసి, స్థానిక మార్కెట్లో విక్రయించే ప్రక్రియకు ఇకపై రెండు నెలల గడువు లభించనుంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) ఈ మేరకు నూతన మార్గ దర్శకాలను విడుదల చేసింది. ఆగస్టు 20న వెలువడిన ఆదేశాల ప్రకారం, టారిఫ్ రేట్ కోటా (టీఆర్‌క్యూ) కింద 10 లక్షల టన్నుల ముడి పంచదారను 2026 అక్టోబర్ 31లోపు దిగుమతి చేసుకుని, అదే గడువులోగా శుద్ధి చేసి విక్రయించాల్సి ఉంది. అయితే, తాజా సవరణ ద్వారా ఈ నిబంధనను మారుస్తూ, దిగుమతి పత్రాలను (బిల్ ఆఫ్ ఎంట్రీ) సమర్పించిన తేదీ నుంచి రెండు నెలల సమయాన్ని కేటాయించారు. దేశీయంగా పంచదార ధరలు గణనీయంగా పెరగడమే ఈ నిర్ణయానికి ప్రధాన ప్రాతిపదిక. జూలై 20వ తేదీన కిలో పంచదార ధర రూ. 48.18 ఉండగా, ఆగస్టు 24 నాటికి




అది ఏకంగా రూ. 63.05కి చేరింది. చక్కెర ఉత్పత్తి తగ్గడం, ప్రతికూల వాతావరణం వల్ల పంట నష్టం వాటిల్లడం, అక్రమ నిల్వలు పెరగడం వంటి అంశాలే ఈ ధరల పెరుగుదలకు కారణమని ప్రభుత్వం విశ్లేషిస్తోంది. ప్రస్తుతం దేశంలో కేవలం 35 నుంచి 39 లక్షల టన్నుల నిల్వలు మాత్రమే ఉండగా, నిబంధనల ప్రకారం 60 లక్షల టన్నుల బఫర్ స్టాక్ ఉండాల్సి ఉంది.

### ప్రభుత్వ ఆఫీసులు చుట్టూ తిరగాల్సిన పని లేకుండా..

# టెక్నాలజీతోనే సేవలు

- టెక్నాలజీతో ప్రభుత్వ సేవలు మరింత సులభతరం
- సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు డేటా ఇంటిగ్రేషన్ విధానం
- ఎల్‌నినో ప్రభావం.. పంటల దిగుబడిపై సమీక్ష



**అమరావతి:** ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సులభంగా, వేగంగా అందాలని, ఇందుకోసం ఏఐ అసిస్టెంట్, బ్లాక్ చెయిన్ వంటి అత్యాధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఏ ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేని విధంగా పాలన ఉండాలని స్పష్టం చేశారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం పదేపదే వాటిని అప్‌లోడ్ చేసే పనిలేకుండా 'డేటా ఇంటిగ్రేషన్' విధానాన్ని అమలు చేయాలని సూచించారు. సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని శాఖలు తమ సమర్థతను పెంచుకుని, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం పరిస్థితిని అధికారులు సీఎంకు వివరించారు. ఈసారి పంటల దిగుబడి సాధారణం కన్నా 20 శాతం తగ్గే అవకాశం ఉందని అంచనా వేశారు. కృష్ణా డెల్టాకు సెప్టెంబర్ నెలాఖరు వరకు పట్టిసీమ ద్వారా నీరందించగలమని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. సాగు ప్రారంభించని చోట్ల వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని ఆదేశించారు. రైతులకు పంపే క్రాప్ అలర్ట్‌లపై తీసుకుంటున్న చర్యలను కూడా పర్యవేక్షించాలని, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని స్పష్టం చేశారు.

# రేవంత్ రెడ్డితో దేశ భద్రతకు ముప్పు

## కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ప్రమాదకరమైన వ్యక్తి అని వ్యాఖ్య

**హైదరాబాద్:** అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి వ్యవహారశైలి రాష్ట్ర శాంతిభద్రతలకే కాకుండా దేశ భద్రతకు కూడా ముప్పుగా మారుతోందని ఆరోపించారు. విదేశీ పర్యటనల్లో రేవంత్ రెడ్డి దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నారని అర్వింద్ విమర్శి ంచారు. విదేశాల్లో దేశంపై విషం చిమ్మే వారితో మాట్లాడటం ద్వారా రాజకీయ ప్రయత్నిస్తున్నారని అర్వింద్ సంచలన వ్యాఖ్యలుదేశ వ్యతిరేక శక్తులతో రేవంత్ రెడ్డి చేతులు కలుపుతున్నారన్న అర్వింద్‌దేశంపై విషం చిమ్మే వారితో మాట్లాడి రాజకీయ లబ్ధి పొందేందుకు యత్నిస్తున్నారని వ్యాఖ్యఇకపై రేవంత్ ప్రతి కదలిక జాతీయ భద్రతా సంస్థల పరిశీలనలో ఉంటుందని వెల్లడి కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ప్రమాదకరమైన వ్యక్తి అని తాను గతంలోనే చెప్పానని, ఇకపై ఆయన





ప్రతి కదలిక జాతీయ భద్రతా సంస్థల పరిశీలనలో ఉంటుందని రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై కూడా అర్వింద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. బకాయిలను క్లియర్ చేస్తామని రాహుల్ గాంధీతో హామీ ఇప్పించినా ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలను పట్టించుకోకుండా విదేశాల నుంచి కొత్త విద్యాసంస్థలను తీసుకొస్తామని చెప్పడం ఏంటని అర్వింద్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాదని తెలంగాణ ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని అన్నారు.

# సైబర్ టెర్రరిజం కేసు రామగుండంలో 'ఉగ్ర' లింకుల కలకలం




**పెద్దపల్లి జిల్లా :** రామగుండం పట్టణానికి చెందిన ఓ యువకుడి ఇంట్లో ఎన్ఐఏ సోదాలు చేపట్టి ంది. గుజరాత్‌కు చెందిన ఎన్ఐఏ బృంద ం రామగుండం అయోధ్యనగర్‌లో ఉండే డెంట ల్ డాక్టర్ ఆయుబ్‌ఖాన్ కుమారుడు ముజామి ల్‌ను తెల్లవారుజామున విచారణ చేసింది. ఉగ్రవాద సంస్థకు చెందిన పలు టెలిగ్రామ్ గ్రూప్‌లలో ముజామిల్ మెంబర్?గా ఉండటం తో వివిధ కోణాల్లో ప్రశ్నించి, వివరాలు సేకరించినట్లు సమాచారం.అయితే ఏఐ కోర్సు నేర్చుకోవడం కోసం ఆయా గ్రూపుల్లో చేరానని, ఏడాదిన్నర క్రితమే వాటి నుంచి బయటకు వచ్చినట్లు ముజామిల్ చెప్పినట్లు తెలిసింది. సెప్టెంబర్ 15న అహ్మదాబాద్‌లోని ఎన్ఐఏ ఆఫీస్‌లో విచారణకు హాజరుకావాలని ముజామి ల్‌కు ఎన్ఐఏ అధికారులు నోటీసులు ఇచ్చారు. ముజామిల్ ల్యాప్‌టాప్‌ను రామగుండం పోలీసులకు అప్పగించి సాంకేతిక అంశాలపై వివరాలు సేకరించారు. ఈ విషయంలో ఎన్ఐఏ అధికారులు, స్థానిక పోలీసులు అధికా రికంగా ఎలాంటి వివరాలను వెల్లడిం చలేదు.స్థానికంగా కలకలం : రామగుండంలో జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు తనిఖీలు చేయడం కలకలం రేపింది. అయితే గతంలోనూ ఇలాంటి తనిఖీలు చేయగా, టెర్రరిస్టుల లింకులు బయటపడటంతో స్థానిక వాసులు మరోసారి తీవ్రంగా చర్చించుకుం టున్నారు.పలు ఉదంతాలివీ : అహ్మదాబాద్‌లో నమోదైన సైబర్ టెర్రరిజం కేసుకు సంబంధించి దేశవ్యాప్తంగా 5 చోట్ల ఎన్?ఐఏ సోదాల్లో భాగంగా ఈ తనిఖీలు జరిగినట్లు సమాచారం. టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కోర్సుల పేరుతో విదేశీ హ్యాండర్లు యువతను ఆకర్షించి, వారి ద్వారా సైబర్, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ఎన్ఐఏ సోదాలు జరిపింది. సుమారు 20 ఏళ్ల క్రితం రామగుండంలో ఓ యువకుడిని ఉగ్ర లింకులతో అదుపులోకి తీసుకున్న విషయం ఈ సమయంలో స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంపై ఎన్ఐఏ గత కొన్నేళ్లుగా పటిష్ఠమైన నిఘా ఉంచింది. 2023 ఆగస్టులో హుస్సేనిపు రా కాలనీలోని ఓ యువకుడి ఇంట్లో తెల్లవాం ుజామున 4 గంటలకే తనిఖీలు నిర్వహించారు. నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)తో ఇతనికి ఉన్న లింకులపై అధికారు లు ఆధారాలను సేకరించారు. నిందితుడు విదేశాల్లో ఉంటున్నప్పటికీ ఇంట్లో లభించిన డిజిటల్ పరికరాలు, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లను ఎన్?ఐఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. యువకులకు ఉన్న సంబంధాలపై ఆరా : జగిత్యాల పట్టణంలో 2023 సెప్టెంబరులో జరిగిన సోదాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. నిజామాబాద్‌కు చెందిన పీఎఫ్ఐ సానుభూతిపరుడితో జగిత్యాల యువకులకు ఉన్న సంబంధాలపై ఎన్ఐఏ విస్తృతంగా ఆపరేషన్ చేపట్టింది. టీఆర్?నగర్, టవర్ సర్కిల్‌లోని పలు మెడికల్ దుకాణాలతో పాటు సుమారు 7 ప్రాంతాల్లో ఒకేసారి సోదా లు జరిగాయి. ఇదే రోజు కరీంనగర్‌లో ఆశ్ర యం పొందుతున్న జగిత్యాల వాసిని అధికా రులు అదుపులోకి కూడా తీసుకున్నారు.

# డిప్యూటీ స్పీకర్ రఘురామపై ఫిర్యాదు - కేసు నమోదులో నిబంధనలు పాటించాలన్న హైకోర్టు



**అమరావతి:** శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు నుంచి తన ప్రాణానికి ముప్పు ఉందని, 2 ప్లస్ 2 పోలీసు భద్రత కల్పించేలా ఆదేశిం చాలని కోరుతూ పారిశ్రామికవేత్త అగతా ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఛైర్మన్/ డైరెక్టర్ మాదల శ్రీనివాసు వేసిన పిటిషన్‌పై సోమవారం హైకోర్టు విచారణ చేపట్టింది. శ్రీనివాసు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసే విషయ ంలో చట్ట నిబంధనలు పాటించాలని సూచి ంచింది.కాగ్నిజిబుల్ నేరానికి పాల్పడినట్లు ఆధారాలు లభిస్తే కేసు నమోదు చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను ఆదేశిస్తూ విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసిం ది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుంచం మహేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు.రఘురామకృష్ణరాజు పంపినట్లుగా చెబుతున్న కొంతమంది వ్యక్తులు గుంటూర లోని తన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించారని మాదల శ్రీనివాసు పిటిషన్?లో తెలిపారు. అంతేకాక తనను కిడ్నాప్ చేసేందుకు యత్నించారని చెప్పారు. ఈ ఘటనపై ఈ ఏడాది జులై 31న ఫిర్యాదు చేసినప్పటికీ గుంటూరులోని పట్టాభిపురం పోలీసులు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. రఘురామకృష్ణరాజు, ఆయన కుటుంబ సభ్యుల ఆధీనంలో తమిళనాడులో ఉన్న 189 మెగావాట్ల ఇండ్-భారత్ పవర్ జెన్‌కామ్ లిమిటెడ్ సంస్థ ఆర్థిక సంక్షోభంలో ఉండగా నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో దివాలా ప్రక్రియ ఎదుర్కొందని వివరించారు. వేలం ప్రక్రియలో తాను ఛైర్మన్‌గా ఉన్న అగతా ఎనర్జీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ రూ.101.42 కోట్లకు దక్కించుకుందని వివరించారు.: దివాలా నిబంధనల ప్రకారం లభించిన డీడ్ ద్వారా ఇండ్-భారత్ పవర్ జెన్‌కామ్ పూర్వ యజమానుల నుంచి సొమ్ము వసూలు చేసుకునేందుకు చట్టపరంగా తనకు హక్కులు లభించాయని మాదల శ్రీనివాస్ తెలిపారు. కంపెనీకి చెందిన ఫైళ్లు అప్పగించాలని, ఎన్‌సీఎల్‌టీ వద్ద పెండింగ్‌లో ఉన్న రికవరీ అప్పీళ్లను వెనక్కి తీసుకోవాలని తన అనుచరులతో రఘురామ బెదిరిస్తున్నారని శ్రీనివాసు పేర్కొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు.. ఈడీ రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ రవాణా కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చేతికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రిమాండ్ రిపోర్ట్ చిక్కింది. ఈ రిపోర్టులో మాజీ మంత్రి ఏ విధంగా అక్రమాలకు పాల్పడ్డారనే విషయాలను ఈడీ స్పష్టంగా వెల్లడించింది.రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని మాజీ మంత్రి అక్రమాలకు పాల్పడ్డారని రిమాండ్ రిపోర్టులో ఈడీ ఆరోపించింది. లిక్కర్ రవాణా వ్యవహారంలో కారుమూరి ఖాతాలోకి రూ.11.95 కోట్లు వెళ్లినట్టు గుర్తించామని పేర్కొంది. మొత్తం రూ.18.09 కోట్ల మనీలాండరింగ్ జరిగినట్టు వెల్లడించింది. అక్రమ మార్గాల్లో వచ్చిన డబ్బుతో కారుమూరి అప్పులు తీర్చడంతో పాటు స్థిరాస్తులు కొనుగోలు చేసినట్టు పేర్కొంది. పుట్టినరోజు వేడుకలు నిర్వహించేందుకు, ఖరీదైన వాచీలు కొనుగోలు చేసేందుకు, విమాన ఛార్జీలు చెల్లించేందుకూ ఖాతాలోని నగదును కారుమూరి ఉపయోగించినట్టు ఈడీ తెలిపింది.మరో నిందితుడు రాజ్ కసిరెడ్డికి మాజీ మంత్రి నెలకు రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు చెల్లించినట్టు ఈడీ రిమాండ్ రిపోర్ట్‌లో తెలిపింది.



లిక్కర్ రవాణా కేసులో కారుమూరికి మొత్తం 10 నోటీసులు ఇచ్చామని.. అయితే దర్యాప్తును అడ్డుకునేందుకు విచారణకు హాజరుకాకుండా తప్పించుకుని తిరిగారని ఆరోపించింది. మద్యం రవాణాలో సబ్‌కాంట్రాక్టులు ఇప్పించినందుకు వచ్చే లాభాల్లో 50 శాతం వాటాను కారుమూరి నాగేశ్వరరావు వసూలు చేసినట్టు ఆరోపించింది. ఈ వ్యవహారంలో కొల్లగొట్టిన డబ్బును కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్టు ఈడీ పేర్కొంది. సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ పేరిట కారుమూరి సబ్‌కాంట్రాక్ట్ పొందినట్టు ఈడీ తెలిపింది. ఆ కాంట్రాక్ట్ ద్వారా వచ్చిన ఆదాయంలో 85 శాతం కారుమూరి కుటుంబానికి, 15 శాతం సుదర్శన్ కన్‌స్ట్రక్షన్‌కు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నట్టు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొంది. సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ ప్రతినిధి సందీప్ ద్వారా ఈ చెల్లింపులు జరిగినట్టు గుర్తించినట్టు తెలిపింది. లిక్కర్ రవాణా వ్యవహారంలో అక్రమంగా వచ్చిన నిధుల మళ్లింపు, సబ్‌కాంట్రాక్టుల ద్వారా జరిగిన లావాదేవీలు, కుటుంబ సభ్యుల ఖాతాలకు నిధుల బదిలీ వంటి అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ చెప్పుకొచ్చింది.

# మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ కేసు.

మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ సీఐ ముత్తు యాదవ్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో అలసత్వం వహించడంతో పాటు.. కేసు నమోదైన తర్వాత నిందితుడిని అదుపులోకి తీసుకునే విషయంలోనూ నిర్లక్ష్యంగా వహించారనే ఆరోపణలపై పోలీస్ ఉన్నతాధికా రులు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోం ది.అయితే సీఐ ముత్తు యాదవ్ కేవలం 3 వారాల క్రితమే జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలోనే బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులకే ఇలా



సస్పెన్షన్‌కు గురికావడం పోలీసు వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు తీరుపై ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. జూబ్లీహి ల్స్‌ల ోని సుమంత్ ఆఫీసుకు గత నెల 30వ తేదీన చెంగిచెర్లకు చెం దిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గొం గిడి హరికృష్ణను డబ్బు వ్యవ హారంపై మాట్లాడేందుకు పిలిపి ంచినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ సుమంత్‌తో పాటు అతని అనుచరు లు ప్రశాంత్, అరుణ్ కుమార్‌రెడ్డి, కార్తీక్, మహేం దర్‌రెడ్డి, రాము సహా పలువురు వ్యక్తులు హరికృష్ణపై ఇనుప రాడ్‌తో దాడి చేసి నట్లు ఫిర్యాదు నమోదైంది.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన హరికృష్ణ.. చెంగిచెర్ల పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. ఆ తర్వాత ఆ కేసును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. అయితే ఈ వ్యవహారం బయటకు రావడంతో సుమంత్ తన ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి పరారైనట్లు పోలీసు లు చెబు తున్నారు. ప్రస్తుతం ఆయన కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.పోలీస్ స్టేషన్లకి జేసీ స్టేషన్ అని పేరు పెట్టండి: కేతిరెడ్డి పెద్దారెడ్డి మంత్‌ను పట్టుకునేందుకు జూబ్లీహిల్స్ పోలీసు లు ఇప్పటికే మూడు ప్రత్యేక బృందాలను ఏర్పా టు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు కూడా మరో బృందంతో గాలింపు చేపట్టినట్లు తెలు స్తోంది.

# నీటి సమస్యకు వెంటనే పరిష్కారం చూపిన వార్డు మెంబర్ లక్ష్మి






**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 25 (బస్వాపూర్ )**
**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామంలోని 3వ వార్డులో నీటి సమస్యకు పరిష్కారం లభించింది. గత కొంతకాలంగా తాగునీటి ఇబ్బందులతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న విషయం తెలుసుకున్న 3వ వార్డు మెంబర్ లక్ష్మి వెంటనే స్పందించారు.ప్రజల సమస్యను సంబంధిత సర్పంచ్ తో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టి 3వ వార్డులో నీటి సమస్యను పరిష్కరించారు. దీంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వార్డు మెంబర్ లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల విష యంలో సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి పరిష్కారం చూపడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి 9100 ఆర్థిక సాయం అందజేత..




**నస్రుల్లాబాద్ ఆగస్టు 25 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో మంగళవారం ఉల్లేంగ పరువయ్య ఇటీవల అనారోగ్యంతోమృతి చెందారు. నసురుల్లాబాద్ గ్రామ కమిటీ సభ్యులు ఆధ్వర్యం లో బాధిత కుటుంబాలను పరాయించారు మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనం తరం910 రూ. ఆర్థిక సాయం అందజేశారు. దాతల అందరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు,

# విశాఖ జూలో 128 కొత్త జీవాల జననం.. పవన్ కల్యాణ్ హర్షం




**అమరావతి, ఆగస్టు 25:** విశాఖపట్నంలోని ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్‌లో 12 రకాల జంతువులు, పక్షులు 128 కొత్త జీవాలకు జన్మనివ్వడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు. దీనిపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి కొత్త జీవం మనలో కొత్త ఆశలు నింపుతుందని, ఒక జాతిని కాపాడటం అంటే ప్రకృతి సంపదను కాపాడుకోవటమే అని చెప్పుకొచ్చారు.'ప్రకృతి ఒడిలో కొత్త జీవం.. పరిరక్షణకు కొత్త బలం. విశాఖ ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్‌లో 12 రకాల జంతువులు, పక్షులు 128 కొత్త జీవాలకు జన్మనివ్వడం సంతోషకరమైన విషయం. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన శాస్త్రీయ సంరక్షణ, పునరుత్పత్తి కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఇది రాష్ట్రంలో వన్యప్రాణుల సంరక్షణ చర్యలకు మరింత బలం చేకూరుస్తోంది. కృత్రిమ ఇంక్యుబేషన్ ద్వారా 10 ఎర్ర అడవి కోడి పిల్లలు, ఒక బ్లూ-గోల్డ్ మకావ్ పిల్లను విజయవంతంగా పొదిగించడం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం. ఈ పునరుత్పత్తి ప్రక్రియలో భాగస్వాములైన అటవీ శాఖ అధికారులు, జూలాజికల్ పార్క్ సిబ్బంది, వెటర్నరీ బృందానికి హృదయపూర్వక అభినందనలు. ప్రతి కొత్త జీవం మనలో కొత్త ఆశలు నింపుతుంది. ఒక జాతిని కాపాడటం అంటే మన ప్రకృతి సంపదను కాపాడుకోవటమే. విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను' అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

# క్రిమినల్ రాజకీయ పార్టీ పెడితే ఎలా ఉంటుందో ఏపీలో చూస్తున్నాం

**అమరావతి, ఆగస్టు 25:**



సమాజంలో క్రిమినల్ అంటే భయపడ తామని, క్రిమినల్ చేసే పనులు సమాజా నికి హానికరమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అటువంటి క్రిమినల్.. రాజకీయ పార్టీ పెట్టి రాజకీయాలు చేస్తే ఎలా ఉంటుందనేది ఏపీలో చూస్తున్నామని తెలిపారు. క్రిమినల్ చేసిన తప్పులు వేరేవారిపై పెట్టి వారు బాధితులుగా మారే విధంగా చేస్తారని మండిపడ్డారు. 2004లో తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్ ఎంతమందిని జైలుకు పంపించారో అందరికీ తెలుసన్నారు. 2019లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రకృతి వనరులను దోచుకున్నారని ఆరోపించారు. బలహీన వర్గాలను అడ్డం పెట్టుకుని మెడ మీద కత్తి పెట్టి మరీ వేధింపులకు గురిచేశారని మంత్రి విమర్శించారు. గొడ్డలిపార్టీ అధినేత ఆర్థికంగా బలపడ్డారని.. బలహీన వర్గాలను బాధితులను చేశారని ఆరోపించారు. 2019 నుంచి 2024 వరకు ఏం చేశారని ప్రశ్నించారు.

Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com